RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | మంగళవారం | 12 -03 - 2024
సంపుటి: 1 | సంచిక : 292 | పేజీలు : 4 | వెల : 5/-

ముస్లింల పవిత్ర రంజాన్



4లో

# మహిళల పేరుతోనే పట్టాలు

## ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్



**ఖమ్మం - ప్రభాతసూర్యుడు :** బడుగు వర్గాల ఆత్మ గౌరవమే ఇందిరమ్మ ఇళ్లని.. పేదల కష్టాలు చూసి ఆనాడు ఇందిరాగాంధీ ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. భద్రాచలంలో ప్రతిష్టాత్మక ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. భద్రాచలం స్వామి వారి ఆశీర్వాదం తీసుకుని పథకం ప్రారంభించానని.. ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్లేనని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు మహిళల పేరుతోనే ఉంటాయని స్పష్టం చేశారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల పేరుతో కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని.. పేదల కలల మీద కేసీఆర్ ఓట్ల వ్యాపారం చేశారని మండిపడ్డారు. చ్చే ఐదేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులకు అందజేసామని రెవెన్యూ, గృహనిర్మాణ, ఐ అండ్ పీఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం, మణుగూరు పర్యటన ఏర్పాట్లను పరిశీలించేందుకు భద్రాచలం వచ్చిన సందర్భంగా పొంగులేటి మీడియాతో మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సోమవారం సీఎం అధికారికంగా ప్రారంభిస్తారని పొంగులేటి తెలిపారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు హామీల్లో భాగంగానే ఈ పథకాన్ని ప్రారంభిస్తామన్నారు.ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఈ పథకం కింద 3,500 ఇళ్లు మంజూరు చేయనున్నారు. ఈ పథకం కింద ప్రతి లబ్ధిదారుడికి రూ.5 లక్షలు మంజూరు చేస్తామన్నారు. అర్హులైన వారికి కూడా ఈ పథకం అందుబాటులో ఉంటుందని తెలిపారు. భద్రాద్రి రాముడి సాక్షిగా ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ఈ పథకం లక్ష్యమని చెప్పారు. రూ.22,500 కోట్లతో 4,50,000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని.. పదేళ్లు చెప్పిన కథనే మళ్లీ మళ్లీ చెప్పి తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

మిగతా 2వ పేజీలో...

# కాంగ్రెస్‌లో కొత్త రూల్

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** టీ కాంగ్రెస్ లీడర్లకు కాంగ్రెస్ అధిష్టానం ట్విస్ట్ ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ హైకమాండ్ కొత్త మెలిక పెట్టింది. అగ్రనాయకత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో ముగ్గురు సీనియర్ లీడర్ల ఆశలపై నీళ్లు జల్లినట్లైంది.పార్లమెంట్ ఎన్నికల్లో టికెట్ల కేటాయింపుపై కాంగ్రెస్ అధిష్టానం కొత్త రూల్ తెచ్చింది. ఒకరికి ఒకేసారి అవకాశం అన్న కొత్త కండీషన్‌తో ముగ్గురు సీనియర్ లీడర్ల లోక్‌సభ ఆశలపై నీలి మేఘాలు కమ్ముకున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి అవకాశం ఇచ్చిన వారికి మళ్లీ లోక్‌సభ పోటీకి అవకాశం ఇచ్చేది లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ఆదేశించారు. దీంతో టీ కాంగ్రెస్‌లోని సీనియర్ నేతలు టి.జీవన్‌రెడ్డి, సంపత్‌కుమార్, మైనంపల్లి హన్మంతరావుకు ఈసారి అవకాశం దక్కేలా కనిపించడం లేదు. పార్టీలో అందరికీ అవకాశాలు ఇవ్వాలనే ఆలోచనతో ఒకరికి ఒకేసారి పోటీ చేసే అవకాశం కల్పించాలని నిర్ణయించింది కాంగ్రెస్. దీనివల్ల కొత్తవారికి అవకాశం ఇవ్వొచ్చని భావిస్తోంది. ఇప్పటికే పోటీ చేసి ఓడిపోయిన వారికి మళ్లీ అవకాశమిస్తే.. యువతరానికి చాన్స్ ఇవ్వలేమని భావిస్తోంది. దీంతో జీవన్‌రెడ్డి, సంపత్‌కుమార్, మైనంపల్లి హన్మంతరావుల పేర్లకు బదులుగా కొత్తవారి పేర్లు తెరపైకి వచ్చాయి.కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్‌రెడ్డి.. అసెంబ్లీ ఎన్నికల్లో జగిత్యాల నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న ఆయన ఉమ్మడి

మిగతా 3వ పేజీలో...



లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ హైకమాండ్ కొత్త మెలిక పెట్టింది. అగ్రనాయకత్వం తాజాగా తీసుకున్న నిర్ణయంతో ముగ్గురు సీనియర్ లీడర్ల ఆశలపై నీళ్లు జల్లినట్లైంది.

# బంధు కాదు భరోసా!

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతు బంధు పథకం రైతు భరోసాగా మారబోతోంది. పేరు మారడంతోపాటు ఆర్థికసాయం కూడా పెరగనుంది. ఈ పథకం ఎప్పటి నుంచి ప్రారంభమవుతుంది. రైతులకు పెట్టబడి ఎంత అందనుంది అనే అంశాలపై ప్రభుత్వం కీలక అప్‌డేట్ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకించిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటి వరకు నాలుగు పథకాలను ప్రారంభించారు. మహాలక్ష్మి గ్యారంటీలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంపు, రూ.500లకే ఎల్పీజీ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలు చేస్తోంది.ప్రస్తుతం తెలంగాణలో రైతుబంధు పథకం అమలులో ఉంది. ఈ పథకం కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏడాదికి ఎకరాకు రూ.10 వేల సాయం అందించింది. దానినే ప్రస్తుత ప్రభుత్వం ఈ యాసంగిలో కొనసాగించింది. పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. వచ్చే వానాకాలం నుంచి రైతుబంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చనుంది. ఈ పథకం కింద రైతులకు, కౌలు రైతులకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.15 వేలు అందించనున్నారు.రైతుభరోసా పథకాన్ని వచ్చే వానాకాలం నుంచే అమలు చేయాని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సాధారణంగా జూన్‌లో రుతుపవనాలు వచ్చిన తర్వాత వానాకాలం సాగు మొదలవుతుంది. ఆ సమయంలో రైతులకు పెట్టుబడి అందించాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. మరో విషయం ఏమిటంటే.. రైతభరోసా కేవలం సాగు భూములకు



వచ్చే వానాకాలం నుంచి రైతుబంధు పథకాన్ని రైతు భరోసాగా మార్చనుంది. ఈ పథకం కింద రైతులకు, కౌలు రైతులకు పెట్టుబడి సాయంగా ఏడాదికి రూ.15 వేలు అందించనున్నారు. రైతుభరోసా పథకాన్ని వచ్చే వానాకాలం నుంచే అమలు చేయాని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

మిగతా 2వ పేజీలో...

# భట్టికి అవమానం



## క్షమాపణ చెప్పాలని డిమాండ్

**నల్గొండ - ప్రభాతసూర్యుడు :** యాదాద్రి లక్ష్మీ నరసింహుని సాక్షిగా డిప్యూటీ సీఎం భట్టికి విక్రమార్కకు అవమానం జరిగిందని బీఆర్ఎస్, బీఎస్పీ నేతలు విమర్శిస్తున్నారు. రెడ్డి నాయకుల దగ్గర ఓ ఎస్సీ బిడ్డను కింద కూర్చోబెట్టారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులు సహా

మిగతా 3వ పేజీలో...

# బీఎస్పీ బీఆర్ఎస్ దోస్తీ!

## అంగీకరించిన బీఎస్పీ అధినేత్రి మాయావతి



**హైదరాబాద్, - ప్రభాతసూర్యుడు :** లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా కొత్త పొత్తులు పొడుస్తున్నాయి. జాతీయ పార్టీలతో ప్రాంతీయ పార్టీలు పొత్తులకు రెడీ అవుతున్నాయి. ఏపీ నుంచి టీడీపీ, ఒడిశా నుంచి బీజేడీ ఎన్డీయేలో చేరగా.. బీఎస్పీ కూడా కలిసొచ్చే ప్రాంతీయ పార్టీలతో పొత్తులకు సిద్ధమవుతోంది. అందులో భాగంగా పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలని బీఎస్పీ నిర్ణయం తీసుకుంది. ఇటీవల మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో భేటీ అయిన తెలంగాణ బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయడంతో పాటు సీట్ల సర్దుబాటుపై చర్చించారు. అనంతరం

మిగతా 2వ పేజీలో...

# కాంగ్రెస్ కైట్.. కహానీ..

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** హైదరాబాద్ పాత బస్తీలో తిరుగులేని ఆధిపత్యం ఉన్న ఎంఐఎం పార్టీ రాజకీయాల గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం మజ్లిస్, బీఆర్ఎస్ లు అవిభక్త కవలలుగా కలిసిమెలిసి ఉన్నాయి. అప్రకటిత మిత్రపక్షాలుగా ఎన్నికలలో ఒకరికి ఒకరు తోడ్పడ్డాయి. అప్రకటిత అనడానికి ఏముంది.. గతంలో తెలంగాణ ముఖ్యమంత్రి హోదాలో కేసీఆర్ ఎలాంటి దాపరికం లేకుండా మజ్లిస్, బీఆర్ఎస్ మిత్రులు అని బహిరంగంగానే ప్రకటించేశారు. అయితే మజ్లిస్ రాజకీయ ప్రస్థానాన్ని గమనిస్తే.. ఆ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచీ కూడా రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీతోనే మిత్రుత్వం నెరపింది. రాష్ట్ర విభజన తరువాత కూడా అదే విధానాన్ని కొనసాగించింది. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం ఆ పార్టీతోనే చెట్టాపట్టాలేసుకు తిరిగింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నంత



మిగతా 3వ పేజీలో...

## ఖాళీ బిందెలతో మహిళలు రాస్తారోకో

2లో

## తిరుమలలో బాలుడి కిడ్నాప్

2లో

# లంచాలు తీసుకుంటే వీపులు పగులుతాయి..



**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌ను ఓడించిన కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ముఖ్యమంత్రిని అవుతానని తన మనసులో మాట బయటపెట్టారు. రేపొద్దున తాను ముఖ్యమంత్రిని అవుతానని, అప్పుడు తన గాళ్ ఫ్రెండ్‌కు కేబినెట్ హోదా ఇస్తానంటూ సంచలనానికి తెరతీశారు. 2028లో తాను సీఎం ప్లాన్‌లో ఉన్నానని, ఆ తరువాత వాళ్లను విడిచి పెట్టేది లేదన్నారు. 2028లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాజకీయ సన్యాసం తీసు కుంటా అని ఇటీవల ఎలాగైతే అన్నారో.. ఇప్పుడు మరో ఛాలెంజ్ చేశారు. బీజేపీ అధికారంలోకి రాకపోతే తాను ఎవరికీ ముఖం చూపించనని స్పష్టం చేశారు.డబ్బులు కలెక్షన్ చేస్తే ఎవరైనా సరే వీపులు పగలకొడతా అంటూ లంచం తీసుకునే అధికారులు, ఉద్యోగులకు ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి వార్నింగ్ ఇచ్చారు. డబ్బు వ్యవహారం తీసుకుంటే తాను ఎంతకైనా తెగించి మాట్లాడతా, ఎక్కడి వరకైనా వెళ్తానన్నారు. తాను రోడ్డు మీదకు వచ్చే వరకు చూసుకుంటూ కూర్చుంటే, అది అధికారులకు.. వారి వెనక ఉన్న వారికి అంత మంచిది కాదని హితవు పలికారు. సిన్సియర్ అధికారులను కాళ్లు మొక్కు నైజం తనదని, నిజాయితీ లేని వాళ్లు, లంచం తీసుకునే వారికి తన వార్నింగ్ అన్నారు. తమలో నిజాయితీ లేదని, తమ వల్ల కాదని

మిగతా 3వ పేజీలో...

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## తిరుమలలో బాలుడి కిడ్నాప్




**తిరుమల- ప్రభాతసూర్యుడు :** తిరుమలలో బాలుడు కిడ్నాప్ కలకలం రేపుతుంది. తెలంగాణ రాష్ట్రం జోగులాంబ జిల్లా నుంచి వచ్చిన నగేష్ కుటుంబ సభ్యులతో తిరుమల కి వచ్చారు. బీఎస్సీటు వద్ద వేచి ఉంటున్న సమయంలో మూడు సంవత్సరాల అభినయని గుర్తు తెలియని మహిళ తీసుకెళ్ళిపోయింది. సమాచారం తెలుసుకున్న టిడిపి అధికారులు స్థానిక పోలీసులకి ఫిర్యాదు చేశారు. రంగంలో దిగిన తిరుమల పోలీసులు, బాలుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. తిరుమలతో పాటు తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ రైల్వే స్టేషన్ రేణిగుంట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో నాలుగు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేస-ున్నారు.

**సుఖాంతమైన బాలుడి కిడ్నాప్ ఘటన**

బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతమయింది. తిరుపతిలోని పెద్దకాపు లే అవుట్లో బాలుడిని పోలీసులు గుర్తించారు. నిందితురాలు తనకు పిల్లలు లేకపోవడంతో బాలుడిని పెంచుకునేందుకు కిడ్నాప్‌కు పాల్పడినట్లు పోలీసులకు చెప్పింది.

# ఆ నలుగురికి కనుగోలు గ్రీన్ సిగ్నల్...



25
హైదరాబాద్ – ప్రభాతసూర్యుడు : తెలంగాణ కాంగ్రెస్ లో మొదటి జాబితాలు పది లేదా పదకొండు మంది అభ్యర్థులు ఉంటారు అనుకుంటే కేవలం నలుగురికి మాత్రమే చోటు దక్కింది. దీంతో అసలు కాంగ్రెస్ లో ఏం జరుగుతుందా అన్న చర్చ ప్రారంభమయింది. అభ్యర్థుల ఎంపిక బాధ్యత అంతా సీఎం రేవంత్ రెడ్డికి ఇచ్చారని అనుకున్నారు. రేవంత్ రెడ్డి కూడా అలాగే అనుకున్నారు. మొదటి అభ్యర్థిగా మహబూబ్ నగర్ నుంచి వంశీచంద్ రెడ్డిని ప్రకటించారు. రెండో అభ్యర్థిగా ప్రకటించకపోయినా చేవెళ్లలో సభ పెట్టి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి ఓటేయాలన్నట్లుగా ప్రచారం చేశారు. మొదటి జాబితాలో వంశీచంద్ రెడ్డికి టిక్కెట్ ఖరారైనా.. పట్నం సునీత పేరు మాత్రం రాలేదు. జహీరాబాద్‌కు సురేశ్ షెట్కార్, మహబూబ్ నగర్ నుంచి వంశీచంద్ రెడ్డి, నల్లగొండ నుంచి కందూరు రఘువీర్ రెడ్డి, మహబూబాబాద్ నుంచి బల్‌రాం నాయక్ పేర్లను ఖరారు చేసింది. మిగతా స్థానాలు పెండింగ్‌లో పెట్టింది. ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ పంపిన సింగిల్ నేమ్స్‌లో బీఆర్ఎస్ నుంచి ఇటీవలే పార్టీలో చేరిన నలుగురు పేర్లు ఉండటం, వారంతా వరుసగా ఉన్న సెగ్మెంట్లలో పోటీకి దించాలని పీఈసీ ఏకాభిప్రాయానికి రావడం ఈ సర్వేకు కారణమైనట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్ నుంచి బొంతు రామ్మోహన్, చేవెళ్ల నుంచి సునీతా మహేందర్ రెడ్డి, మల్కాజ్‌గిరి నుంచి కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, మెదక్ నుంచి నీలం మధును పోటీకి దించాలని నిర్ణయించింది. ఈ నలుగురు కూడా ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. దీనిపై పునరాలోచించాలని భావిస్తున్న కాంగ్రెస్ అధినాయకత్వం మిగతా 13 సెగ్మెంట్లలో ఫ్లాష్ సర్వే చేయించాలని నిర్ణయించింది. కాంగ్రెస్ పొలిటికల్ స్ట్రాటజిస్ట్ సునీల్ కనుగోలు నేతృత్వంలోని సర్వే టీం రంగంలోకి దిగింది. అభ్యర్థుల బలాబలాలను అంచనా వేసే పనిలో పడిందని తెలుస్తోంది. సర్వే ఆధారంగా టికెట్లను ఫైనల్ చేసే అవకాశం ఉంది. పార్టీలో చేరడానికి సంప్రదింపులు జరుపుతున్న వారి అంశాన్ని కూడా సర్వే టీములు ప్రస్తావించి ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోనున్నట్టు సమాచారం. నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ నేత కాంగ్రెస్‌లో చేరి మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయడానికి కాంగ్రెస్‌తో టచ్‌లోకి వెళ్లినట్లు ప్రచారం జరుగుతోంది. ఆయనకు టికెట్ ఇస్తే ఎలా ఉంటుంది? గెలిచే అవకావం ఉందా..? అనే అంశంపైనా ఆరా తీస్తున్నట్టు సమాచారం. ఇలా మరికొన్ని సెగ్మెంట్లలోనూ జాయిన్ చేసుకోబోయే లీడర్ల గురించి .. వారిని అభ్యర్థులుగా ఖరారు చేస్తే ఎలా ఉంటుంది..? అనే అంశాలపైనా ఫీడ్ బ్యాక్ తీసుకొని సర్వే నిర్వహిస్తున్నారు.వారసుల కోసం నేతల ఆరాటం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి కాస్త ఊపు ఉందని గట్టిగా నమ్ముతున్నారు. తమ వారసులను రాజకీయాల్లోకి తీసుకొచ్చి స్థిరపడేలా చేయడానికి ఇంత కంటే మంచి సమయం ఉండదని అనుకుంటున్నారు. సీనియర్ నేతలంతా.. లోక్ సభ ఎన్నికల్లో తమ వారసులకు లేకపోతే కుటుంబసభ్యులకు టిక్కెట్లు ఇవ్వాలని హైకమాండ్ పై ఒత్తిడి పెంచుతున్నారు. పార్టీని అంటి పెట్టుకుని ఉన్నాం కాబట్టి తమకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఉన్న పదిహేడు ఎంపీ సీట్లలో పది చోట్లకుపైగా ఎంపీ టిక్కెట్లు అన్నీ తమ వారసులకే కావాలని సీనియర్ నేతలు పట్టుబడుతున్నారు. దీంతో హైకమాండ్ తల పట్టుకోవాల్సి వస్తోంది. పార్లమెంటు ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ సాగుతోంది. అన్ని చోట్లా.. తమ వారసుల్ని నిలబెట్టడానికి ఆయా ప్రాంతాల సీనియర్లు ప్రయత్నిస్తున్నారు. తమ వారసులకు టికెట్లు ఇవ్వాలంటూ పార్టీ సీనియర్లు అధిష్ఠానంపై ఒత్తిడి పెంచుతున్నారు. మరోవైపు టీపీసీసీ అధ్యక్షులు, సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోతున్నారు. దీంతో ఎంపీ అభ్యర్థుల ఎంపిక పార్టీకి కత్తిమీద సాములా తయారైంది. జనవరి చివరివారంలో ఎంపీ అభ్యర్థుల కోసం పార్టీ నేతల నుంచి కాంగ్రెస్ దరఖాస్తులను ఆహ్వానించింది. దాదాపు 800లకు పైగా దరఖాస్తులు వచ్చాయి. వాటిని పరిశీలించి కొన్ని పేర్లను అధిష్ఠానానికి పంపింది. కానీ ఎలాంటి హడావుడి లేకుండానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థిగా చల్లా వంశీచంద్‌రెడ్డిని ప్రకటించడంతో అభ్యర్థుల ఎంపిక మరోసారి చర్చనీయాంశంగా మారింది. పార్టీ సీనియర్లు తమ వారసులకు, కుటుంబ సభ్యులకు ఇప్పించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఈ సారి కాంగ్రెస్ పార్టీకి మెరుగైన అవకాశాలు ఉంటాయన్న అభిప్రాయంతో చాలా నియోజకవర్గాల్లో పోటీ కూడా ఎక్కువగానే ఉన్నది. ఇప్పటికే అనేకులు ఎంపీ టికెట్ ఆశించి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. మరికొంత మంది వ్యాపారవేత్తలు కూడా హస్తం గూటికి చేరుకున్నారు. పార్టీ సీనియర్ నాయకులు ఉండనే ఉన్నారు. తమకు కాదంటే తమ వారసులకు టికెట్లు ఇవ్వాలని కోరుతున్నారు.అందులో నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం నుంచి మాజీ మంత్రి కె. జానారెడ్డి తమ వారసుని కోసం తీవ్ర ప్రయత్నాలు చేస-ున్నారు. ఆయన కుమారుడు రఘువీర్‌రెడ్డి మిర్యాలగూడ అసెంబ్లీ టికెట్ ఆశించినప్పటికీ ఓ కుమారుడికి నాగార్జున సాగర్ టిక్కెట్ ఇవ్వడంతో పార్టీ పట్టించుకోలేదు. ఇప్పుడు ఆయనకు నల్లగొండ ఎంపీ టిక్కెట్ అడుగుతున్నారు జానారెడ్డి. ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నుంచి వారసుల పోటు ఎక్కువైంది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భార్య నందిని మల్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తమ్ముడు ప్రసాదరెడ్డి ప్రయత్నిస్తున్నట్టు ఆ జిల్లాల్లో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నది. మెదక్ నియోజకవర్గం నుంచి తనకు ఎంపీ టికెట్ ఇవ్వాలంటూ మైనంపల్లి హన్మంతరావు అడుగుతున్నారు. అదే టికెట్‌ను తన కూతురు త్రిషలకు ఇప్పించుకునేందుకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. తన భార్య నిర్మల కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ప్రయత్నిస్తున్నారు. భార్యకు కాదంటే, తన కూతురుకు ఇవ్వాలని అధిష్ఠానానికి మొరపెట్టుకుంటున్నారు. పెద్దపల్లి పార్లమెంటు నుంచి తన కుమారుడు గడ్డం వంశీకి టికెట్టు ఇప్పించుకునేందుకు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి ప్రయత్నిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరి కాంగ్రెస్ బీఫామ్ పొందారు. పార్లమెంటు ఎన్నికల్లో ఆయన కుమారుడికి టికెట్ ఆశిస్తున్నారు. భువనగిరి నుంచి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భార్యకు ఎంపీ టికెట్ లేదా తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోర-ుతున్నట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. చేవెళ్ల పార్లమెంటు నుంచి పట్నం మహేందర్‌రెడ్డి భార్య రంగారెడ్డి జెడ్పీ చైర్ పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డికి టికెట్ ఇప్పించుకునేందుకు ఆమెను పార్టీలో చేర్పించారు. కాంగ్రెస్ పార్టీలో వారసులకు టికెట్లు అన్న చర్చపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కార్యకర్తల అండతో రాజకీయంగా ఎదిగిన సీనియర్ నేతల తీరుపట్ల అసంతృప్తి వ్యక్తమవుతున్నది. పోస్టర్లు వేయడానికి, జనసమీకరణ చేయడానికి, ప్రతి విషయంలో అండగా ఉన్న తమను కాదని వారసుల కోసం పాకులాడటం సరైందికాదని చెబుతున్నారు. కార్యకర్తలను కాదని తమ కుటుంబ ప్యాకేజీ కోసం తాపత్రాయ పడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాంగ్రెస్ పార్టీకి వారసుల పార్టీ అనే ముద్ర ఉంది. దీన్ని చెరుపుకుని కొత్త నాయకత్వాన్ని పెంచుకుంటేనే.. భవిష్యత్ లో .. నాయకత్వానికి ఢోకా లేకుండా ఉంటుంది. కానీ సీనియర్ నేతలు.. పార్టీ అంటే తమ ఆస్తి అన్నట్లుగా వ్యవహరిస్తుండటం.. పార్టీ నేతల ఎదుగుదల కోసం కృషిచేసిన వారికి పదవులు కావాలని మాత్రం అడగకపోవడం పట్ల విమర్శలు వస్తున్నాయి. బీఆర్ఎస్ వారసులకు ఇచ్చిన ప్రాధాన్యతను తప్పుపట్టిన కాంగ్రెస్?అదే దారిలో నడుస్తుందన్న నిందలు ఈ కారణంగానే ఎదుర్కోవాల్సివస్తోంది. అందుకే పార్టీ కోసం కష్టపడి పని చేసిన యువనేతలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరేవారు ఎక్కువగా ఉన్నారు. ఈ సీట్ల పంచాయతీని తేల్చడం.. కాంగ్రెస్ హైకమాండ్‌కు అంత తేలిక కాదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ఖాళీ బిందెలతో మహిళలు రాస్తారోకో



**ఖమ్మం - ప్రభాతసూర్యుడు :** ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల పరిధిలోని లింగగూడెం గ్రామంలో మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డు ఎక్కి ఆందోళన చేపట్టారు.ఐదు రోజుల నుంచి నీళ్లు రాకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం త్రాగేందుకు కూడా నీరు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఖాళీ బిందెలతో గ్రామం లోని ప్రధాన రహదారి పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు.గ్రామంలో నెలకొన్న నీటి సమస్యపై అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని అధికారుల తీరుపై మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు.నీటి సమస్యల పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదంటూ రోడ్డు కు అడ్డంగా తాడు కట్టి రాకపోకలు నిలిపి వేసి ఆందోళన చేపట్టారు.

# చెరువులకు జీవం పోస్తాం



**యాదాద్రి - ప్రభాతసూర్యుడు :** మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మండలం లోని లక్కారం, చౌటుప్పల్, తంగడపల్లి చెరువులను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పరిశీలించారు. తరువాత రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు లో చాలా కాలంగా చెరువులను పట్టించుకోనీ కారణంగా అడుగంటిపోయాయ్. ప్రతి వర్షపు నీటి చుక్కను చెరువులో నింపే బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది. గొలుసు కట్టు పద్ధతి ద్వారా అన్ని చెరువులలో నీటిని నింపాల్సిన అవసరం ఉన్నది. చెరువులను సుందరీకరణ చేసి ఆహ్లాదకరంగా పార్కులను ఏర్పాటు చేయాల్సింది. బెంగుళూరు కు చెందిన ఆనంద్ మల్లిగం అనే "లెక్ మెన్ ఆఫ్ బెంగుళూర్" సిటీ గా పెరోధింన నిపుణులతో పరిశీలించడం జరిగింది. త్వరలో ప్రణాళిక సిద్ధం చేసి చెరువులను నింపి నీటి సమస్యను తగ్గిస్తామని అన్నారు.

# కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా దాసరి నర్సింగ్ రావు



ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుంటున్న నర్సింగ్ రావు



దాసరి నర్సింగ్ రావు (ఫైల్ ఫోటో)

**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :** పెద్ద అంబర్ పేట్ కు చెందిన దాసరి నర్సింగ్ రావు కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డి జారీ చేసిన నియామక పత్రాన్ని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ రావు మాట్లాడుతూ.. జిల్లా కార్యదర్శి నియామకానికి సహకరించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, జడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చెవుల స్వప్న చిరంజీవి, సహకార సంఘం డైరెక్టర్ గంటా శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పసుల రాజేందర్ ముదిరాజ్, శంకరయ్య గౌడ్,గంట లక్ష్మారెడ్డి, రాజలింగం,కే అశోక్ రెడ్డి, నాగేష్ ముదిరాజ్, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ, బీఆర్ఎస్ దోస్తీ!

మొదటిపేజీ తరువాయి..

రెండు పార్టీలు పొత్తు పెట్టుకుంటున్నట్లు కేసీఆర్, ఆర్ఎస్పీ ఉమ్మడి ప్రకటన చేశారు.అయితే బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి మాత్రం భిన్నమైన ప్రకటన చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీలతో పొత్తు ఉండదని, ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటించారు. యూపీలో మాత్రమే పొత్తులు ఉంటాయని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తుపై కేసీఆర్, ఆర్ఎస్పీ ప్రకటన చేసిన కొద్ది రోజుల్లోనే యామావతి చేసిన ప్రకటనతో సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో మాయావతి చేసిన వ్యాఖ్యలపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ క్లారిటీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీఎస్పీ పొత్తుకు మాయావతి అంగీకారం తెలిపారని అన్నారు. పొత్తులకు సంబంధించి త్వరలో మరోసారి కేసీఆర్‌తో చర్చలు జరుపుతామని స్పష్టం చేశారు. మాయావతి వ్యాఖ్యలు చర్చనీయాంశం కావడంతో.. ఆర్ఎస్పీ మీడియాకు ముందుకు వచ్చి క్లారిటీ ఇవ్వాల్సి వచ్చింది.బీఆర్ఎస్‌తో పొత్తుపై చర్చలు జరిపేందుకు త్వరలో బీఎస్పీ ఎంపీ, కేంద్ర సమన్వయకర్త రాంజీ మెహన్జీ దూతగా రానున్నట్లు ఆర్ఎస్పీ తెలిపరు. ప్రస్తుతం బీఆర్ఎస్ దేశంలోని ఏ కూటమిలో లేనందున ఆ పార్టీతో కలిసి పనిచేయడానికి మాయావతి అనుమతించినట్లు బీఎస్పీ హైకమాండ్ తనకు తెలిపిందన్నారు. మాయావతి చేసిన ట్వీట్ సారాంశాన్ని అర్థం చేసుకోకుండా చాలామంది రకరకాల ఊహాగానాలు చేస్తున్నారని, గతంలో అనేకసార్లు మాయావతి తాము ఏజాతీయ పార్టీలతో లేదా ఎన్డీయే, ఇండియా కూటములతో పొత్తు పెట్టుకోమని స్పష్టం చెప్పారని,అప్పట్లో కూడా తృతీయ ఫ్రంట్ అని మీడియాలో వస్తున్న అసత్య కథనాల మీద వివరణ ఇచ్చారని ఆర్ఎస్పీ గుర్తు చేశారు. యూపీ లో కూడా ఒంటరిగా పోటీ చేస్తామని చెప్పారని, అంతే తప్ప ఏ కూటమిలో లేని పార్టీలతో పనిచేయడం గురించి ప్రస్తావించలేదని అన్నారు.బీఆర్ఎస్‌తో సీట్ల పంపకంపై త్వరలోనే చర్చలు జరుపుతామని, అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.పొత్తుకు సంబంధించి అసత్యప్రచారాలను నమ్మవద్దని సూచించారు. కాగా అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ ఒంటరిగా పోటీ చేసింది. ఎన్నికల సమయంలో కేసీఆర్ ప్రభుత్వంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్‌పై దుమ్మెత్తిపోసిన ఆయన.. ఇప్పుడు బీఆర్ఎస్‌తో కలవడం తెలంగాణ రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరుస్తుంది

# మహిళల పేరుతోనే పట్టాలు

మొదటిపేజీ తరువాయి..



మోసం చేశారని మండిపడ్డారు. అందుకే కేసీఆర్ పాలనను బొందపెట్టి ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ కు సవాల్ విసిరారు. ఏ ఊరిలో కేసీఆర్ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇచ్చారో ఆ ఊర్లోనే ఆయన ఓట్లు అడగాలని.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లో తాము ఓట్లు అడుగుతామని ఛాలెంజ్ చేశారు. పేదలకు ఇళ్లు ఇస్తామన్న బీజేపీ తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇళ్లు ఇచ్చిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతులను బలి తీసుకున్న ప్రభుత్వం బీజేపీ ప్రభుత్వమని ధ్వజమెత్తారు. 'ఖమ్మం జిల్లాకు కాంగ్రెస్ కు ఓ బలమైన బంధం ఉంది. అందుకే ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఖమ్మం జిల్లాలో ప్రారంభించాం. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పేదలకు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు అందించేందుకు ఈ పథకాన్ని ప్రారంభించాం. నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.' అని రేవంత్ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల బాధ చూసే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. 'ఇచ్చిన హమీలను 90 రోజుల్లోగా అమలు చేస్తున్నాం. సొంతింటి కల సాకారం కోసం ప్రజలు పదేళ్లుగా ఎదురు చూశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించాం. గత ప్రభుత్వాలు కట్టిన ఇళ్లకూ పట్టాలు ఇస్తాం. భద్రాచలం అభివృద్ధికి మా వద్ద కార్యాచరణ ప్రణాళిక ఉంది.' అని భట్టి పేర్కొన్నారు.

'రామయ్యను కేసీఆర్ మోసం చేశారు'

అటు, భద్రాద్రి రాముడిని కూడా కేసీఆర్ మోసం చేశారని.. ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని.. పదేళ్ల పాలనలో రూ.7 లక్షల కోట్లు అప్పు చేశారని విమర్శించారు. డబుల్ బెడ్రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేస్తే.. తాము పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని స్పష్టం చేశారు.మరోవైపు సీఎం జిల్లా పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం పర్యటనకు 15 మంది అదనపు ఎస్పీలు, 35 మంది డీఎస్పీలు, 55 మంది సీఐలు, 320 మంది కానిస్టేబుళ్లు, 65 మంది మహిళా పీసీలు, 230 మంది హోంగార్డులు ఉంటారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు..అంతకు ముందు సీఎం రేవంత్ భద్రాచలం సీతారాముని ఆలయానికి వెళ్లారు. ఆలయ ఈవో, వేద పండితులు పూర్ణ కుంభంతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం వెంట మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క ఉన్నారు

# బంధు కాదు భరోసా!

మొదటిపేజీ తరువాయి..

మాత్రమే ఇవ్వనున్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ద్వారా లక్షలాది అనర్హులకు కూడా రైతుబంధు ఇచ్చింది. సాగు చేయని గుట్టలు, కొండలు, రియల్ వెంచర్లకు కూడా రైతుబంధు ఇచ్చినట్లు గుర్తించారు. మరోవైపు ఆర్థికంగా ఉన్నవారికి రైతుబంధు ఇవ్వడంపై విమర్శలు వస్తున్నాయి. ఈ తరుణంలో అర్హులకే రైతుభరోసా ఇచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.తెలంగాణ రైతులకు ఆర్థికంగా అండగా ఉండేందుకు 2018లో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పథకాన్ని ప్రారంభించింది. భూమి ఉన్న ప్రతీ రైతుకు ఎకరాకు ఏటా రూ.10వేలు ఇచ్చారు. 2023, ఆగస్టు నాటికి 11 విడతల్లో రైతుబంధు పథకం కింద డబ్బులు అందించారు. గత వానాకాలం సీజన్ వరకు రూ.72,910 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా రైతుబంధును యాసంగిలో కొనసాగించింది.



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# ఓఆర్‌ఆర్‌పై ప్రమాదం




**రంగారెడ్డి - ప్రభాతసూర్యుడు :** నార్సింగీ ఔటర్ రింగ్ రోడ్ పై రోడ్డు ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్ లో వచ్చిన కూరగాయల వాహనం, కారును ఢీ కొట్టింది. ఘటనలో ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఔటర్ రింగు రోడ్డు పై కంఫూజ్ అయి రాంగ్ రూట్ లో ఔటర్ పైకి బొలొరో వాహనం దూసుకొని వచ్చింది. ప్రమాదంతో భారీ గా ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేసారు.

### డివైడర్ ను ఢీకొన్న కారు

**హైదరాబాద్ :** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో అర్ధరాత్రి కారు బీభత్సం సృష్టించింది. జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 45లో అదుపుతప్పిని కారు డివైడర్ పైకి దూసుకెళ్లింది. కారులో మద్యం మత్తులో యువకుల హల్చల్ చేసినట్లు సమాచారం. ప్రమాదంలో కారు ముందు భాగం తుక్కుతుక్కు అయింది. మద్యం మత్తులో కారును డ్రైవ్ చేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. కారు డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు.

# బిజేడీ, బిజేపీ పొత్తుకు బ్రేక్..



**భువనేశ్వర్ - ప్రభాతసూర్యుడు :** బీజెపికి నమ్మదగిన మిత్రుల్లో ఒడిశాలో నవీన్ పట్నాయక్ ఒకరు. బిజెపితో పొత్తు పెట్టుకుని ఒడిస్సాలో అధికారం లోకి వచ్చిన నవీన్ సుదీర్ఘకాలం ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. పొత్తులో భాగంగా బీజేడీ బలోపేతం అయినా.. బిజెపి బలపడక పోవడం విశేషం. అయితే బిజెపి సహకారంతో అధికారంలోకి వచ్చాను అన్న అభిమానంతో జాతీయస్థాయిలో ఎన్నడూ బిజెపిని వ్యతిరేకించలేదు. ఆ పార్టీకి దూరం జరిగినా కాంగ్రెస్ కు దగ్గర కాలేదు. ఇప్పుడు అదే అభిమానంతో 2024 ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకోవాలని నవీన్ భావించారు. కానీ బిజెపి నుంచి సీట్ల డిమాండ్ పెరగడంతో ఒంటరి పోరుకు బీజేడీ సిద్ధమైందని ప్రచారం జరుగుతోంది. సార్వత్రిక ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిస్సా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో బిజెపితో పొత్తు పెట్టుకుని పోటీ చేయాలని బిజెడి భావించింది. కానీ రెండు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు వద్ద ప్రతిష్టంభన ఏర్పడినట్లు సమాచారం. ఒడిస్సాలో మొత్తం 147 అసెంబ్లీ, 21 లోక్ సభ నియోజకవర్గాలు ఉన్నాయి. అన్ని స్థానాల్లో బిజెపి తన అభ్యర్థులను నిలబెడు తుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ ప్రకటించారు. అధికార బీజేడీతో సీట్ల సర్దుబాటు విషయంలో ఏకాభిప్రాయం రాకపోవడం వల్లే ఈ నిర్ణయం ప్రకటించినట్లు తెలుస్తోంది. తొలిసారిగా 2000లో బిజెపితో బీజేడీ పొత్తు పెట్టుకుంది. ఆ ఎన్నికల్లో కూటమి విజయం సాధించింది. నవీన్ పట్నాయక్ సీఎం అయ్యారు. ఒడిస్సా పై పట్టు సాధించారు. అయితే బిజెపి మాత్రం బలోపేతం కాలేదు. అరకొర సీట్లను మాత్రమే ఆ పార్టీ దక్కించుకుంటూ వస్తోంది. గత ఎన్నికల్లో బిజెడి 12 స్థానాల్లో గెలుపొందగా.. బిజెపి ఎనిమిది లోక్ సభ స్థానాలను గెలుచుకుంది. దీంతో బిజెడితో సమానంగా బిజెపి సీట్లు కోరుకుంటుంది. మొత్తం 21 లోక్ సభ స్థానాలకు గాను.. బిజెపి 14 స్థానాలను డిమాండ్ చేస్తుంది. అటు అసెంబ్లీ స్థానాల్లో సైతం సగం సీట్లను కోరుతోంది. అన్ని సీట్లు ఇచ్చేందుకు బీజేడీ మొగ్గు చూపించడం లేదు. దాని ఫలితంగా సీట్ల సర్దుబాటు విషయంలో చిక్కుముడి ఎదురైంది. బిజెపి ఒంటరి పోరుకు సిద్ధమైంది. అయితే ఈ విషయంలో అమిత్ షా ప్రత్యేకంగా దృష్టి పెడతారని తెలుస్తోంది. వీలైనంతవరకు ఒడిస్సాలో బీజేడీతో పొత్తుకే బిజెపి మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. మరి అది ఎంతవరకు ఫలిస్తుందో చూడాలి.

> ఒడిస్సాలో మొత్తం 147 అసెంబ్లీ, 21 లోక్ సభ నియోజకవర్గాలు ఉన్నాయి. అన్ని స్థానాల్లో బిజెపి తన అభ్యర్థులను నిలబెడు తుం దని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మన్మోహన్ సమాల్ ప్రకటించారు. అధికార బీజేడీతో సీట్ల సర్దుబాటు విషయంలో ఏకాభిప్రాయం రాకపోవడం వల్లే ఈ నిర్ణయం ప్రకటించినట్లు తెలుస్తోంది.

## కరీంనగర్‌లో సెంటిమెంట్

# ఫలిస్తుందా?



**కరీంనగర్ - ప్రభాతసూర్యుడు :** శాసనసభ ఎన్నికల్లో ఎదురైన ఓటమితో నిరాశా నిస్పృహల్లోకి వెళ్లిన పార్టీ యంత్రాంగంలో జోష్ నింపేందుకు బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సమాయత్తమవుతున్నారు. శాసనసభ ఎన్నికల అనంతరం తుంటి ఎముక విరగడంతో ఆసుపత్రిలో చేరిన కేసీఆర్ ఇటీవలి కాలంలోనే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. కేఆర్ఎంబీ పరిధిలోకి కృష్ణా ప్రాజెక్టులను అప్పగించే ప్రతిపాదనలకు వ్యతిరేకంగా నల్లగొండలో నిర్వహించిన బహిరంగసభకు మాజీ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా హాజరైన ఆయన తరువాత తెలంగాణ భవన్‌లో జరిగిన పార్లమెంటరీ సమావేశాల్లో పాల్గొని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మెజారిటీ సీట్లను గెలవడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఇటీవల పార్టీ కార్యాలయంలో జరిగిన కరీంనగర్, పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గాల సమావేశంలో కరీంనగర్ వేదికగా భారీ బహిరంగసభకు పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికలకు సమర శంఖారావం పూరిస్తూ ఈనెల 12న కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణలో లక్ష మందితో సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో మరోసారి పరీక్ష ఎదుర్కొంటున్న వేళ, బీఆర్ఎస్ పార్టీ తన పార్లమెంట్ ఎన్నికల శంఖారావానికి కరీంనగర్‌లోని ఎస్ఆర్ఆర్ మైదానాన్ని ఎంచుకుంది. మార్చి 12వ తేదీన గులాబీ బాస్ కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ఏం మాట్లాడబోతున్నారన్నది ఆసక్తిని రేకెత్తిస్తోంది. మళ్లీ బీఆర్ఎస్ పునర్ వైభవం కోసం వచ్చే పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఆ పార్టీ కరీంనగర్ ను వేదిక చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆ సభను సక్సెస్ చేసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు నడుం బిగించాయి. మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ తదితరులు ఎస్ఆర్ఆర్‌లో సభా ఏర్పాట్లు పరిశీలించారు. నాటి టీఆర్ఎస్‌కు, నేటి బీఆర్ఎస్‌కు పార్టీ చరిత్రలో ఓ మైలురాయి. అంతేకాదు, 2009, డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసిన తర్వాత మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మలి దశకు ఉపిరి పోసింది ఇక్కడే. ఆంధ్రాలో ఊపందుకున్న ఉద్యమంతో నాటి కేంద్రంలోని కాంగ్రెస్ సర్కార్ యూటర్న్ తీసుకోవడంతో.. తెలంగాణాలో ఉద్యమం మరింత తీవ్రమైంది. కరీంనగర్ ఉత్తర తెలంగాణా భవన్ నుంచి సిద్ధిపేటకు బయల్దేరిన కేసిఆర్‌ను.. కరీంనగర్ శివార్లలోని అల్గనూరు వద్ద పోలీసుల అరెస్ట్ చేయడం.. ఖమ్మం తరలించడం.. ఆసుపత్రిలో కూడా కేసీఆర్ తన ఆమరణ దీక్ష కొనసాగించడం వంటి ఎన్నో కీలక ఘట్టాలకు.. కరీంనగర్ సాక్షిభూతంగా నిల్చింది. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సాధన.. ఉద్యమ నేత కేసీఆర్ రెండు పర్యాయాలు సీఎం అవ్వడం బీఆర్ఎస్ పార్టీ ప్రస్థానంలో మరిచిపోలేని చరిత్ర. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమితో కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకోవడంతో.. రాష్ట్రంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన మూడు నెలల వ్యవధిలోనే రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి 39 మంది ఎమ్మెల్యేలు గెలిచి నప్పటికీ, కొందరు పక్క చూపులు చూస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది. ముగ్గురు సిట్టింగ్ ఎంపీలు వెంకటేశ్ నేత (పెద్దపల్లి), పి.రాములు (నాగర్‌కర్నూలు), బీబీ పాటిల్ (జహీరాబాద్) ఇప్పటికే వేరే పార్టీల్లోకి జంప్ చేశారు. పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా సిట్టింగ్‌లు భయపడు తున్నారని ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయనని చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి పార్టీ అధిష్టానానికి సంకేతాలు ఇవ్వగా, మల్కాజిగిరి నుంచి తమ కుటుంబ సభ్యులెవరూ పోటీలో ఉండరని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి శుక్రవారం కేటీఆర్‌ను కలిసి చెప్పారు. దీంతో పార్టీ బలంగా ఉందనే సంకేతాలు ఇచ్చేందుకు కరీంనగర్‌లో భారీ బహిరంగ సభతో సత్తా చాటాలని నిర్ణయించారు. కరీంనగర్ సభతో మరింత దూకుడు పెంచాలని భావిస్తున్నారు. కరీంనగర్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో బీజేపీతో ఢీ అంటే ఢీ అనేందుకు సిద్ధపడుతున్నట్టు కనబడుతోంది. కాంగ్రెస్ తమ అభ్యర్థి ఎవరో ఇంకా ప్రకటిఃచని నేపథ్యంలో.. పోటీలో బీజేపీని ఢీకొనేలా ప్రణాళిక రచిస్తోంది. మరి సెంటిమెంట్ గా కలిసి వచ్చిన కరీంనగర్ గడ్డ ఈసారి బీఆర్ఎస్ కు ఎలాంటి ఫలితాన్ని రుచి చూపించబోతోందన్న ఎన్నో అంశాలు ఇప్పుడు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

> లోక్‌సభ ఎన్నికలకు సమర శంఖారావం పూరిస్తూ ఈనెల 12న కరీంనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణలో లక్ష మందితో సభ నిర్వహించా లని నిర్ణయించారు. గులాబీ బాస్ కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ఏం మాట్లాడబోతున్నారన్నది ఆసక్తిని రేకెత్తిస్తోంది. మళ్లీ బీఆర్ఎస్ పునర్ వైభవం కోసం వచ్చే పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఆ పార్టీ కరీంనగర్ ను వేదిక చేసుకుంది.

# తెలంగాణకు కాబోయే సీఎంను...



**హైదరాబాద్, - ప్రభాతసూర్యుడు :** హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ లను ఓడించిన కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ముఖ్యమంత్రిని అవుతానని తన మనసులో మాట బయటపెట్టారు. రేపొద్దున తాను ముఖ్యమంత్రిని అవుతానని, అప్పుడు తన గాళ్ ఫ్రెండ్‌కు కేబినెట్ హోదా ఇస్తానంటూ సంచలనానికి తెరతీశారు. 2028లో తాను సీఎం ప్లాన్ లో ఉన్నానని, ఆ తరువాత వాళ్లను విడిచి పెట్టేది లేదన్నారు. 2028లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. రాజకీయ సన్యాసం తీసుకుంటా అని ఇటీవల ఎలాగైతే అన్నారో.. ఇప్పుడు మరో ఛాలెంజ్ చేశారు. బీజేపీ అధికారం లోకి రాకపోతే తాను ఎవరికీ ముఖం చూపించనని స్పష్టం చేశారు. డబ్బులు కలెక్షన్ చేస్తే ఎవరైనా సరే వీపులు పగలకొడతా అంటూ లంచం తీసుకునే అధికారులు, ఉద్యోగులకు ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి వార్నింగ్ ఇచ్చారు. డబ్బు వ్యవహారం తీసుకుంటే తాను ఎంతకైనా తెగించి మాట్లాడతా, ఎక్కడి వరకైనా వెళ్తానన్నారు. తాను రోడ్డు మీదకు వచ్చే వరకు చూసుకుంటూ కూర్చుంటే, అది అధికారులకు.. వారి వెనక ఉన్న వారికి అంత మంచిది కాదని హితవు పలికారు. సిన్సియర్ అధికారులను కాళ్లు మొక్కు నైజం తనదని, నిజాయితీ లేని వాళ్లు, లంచం తీసుకునే వారికి తన వార్నింగ్ అన్నారు. తమలో నిజాయితీ లేదని, తమ వల్ల కాదని భావిస్తే కామారెడ్డి నుంచి వాలంటరీ ట్రాన్స్ ఫర్ చేసుకోవాలని వెళ్లిపోవాలని సూచించారు. తాను ముక్కుసూటి వ్యక్తినని, తన నైజం ఇంతేనని ప్రజలకు, అధికారులకు మరోసారి స్పష్టం చేశారు. తాను మార్పు కోరుకుంటున్నా నని, ప్రజా ప్రతినిధులు నిజాయితీగా ఉంటే.. అధికారులు సైతం అంతే నిజాయితీపరులుగా ఉంటారని నమ్మే వ్యక్తిని తానని చెప్పారు. నిజా యితీగా ఉంటూ మద్యం, డబ్బులు పంచ కుండా ప్రజల్లో తిరిగి ఎన్నికల్లో విజయం సాధించిన వ్యక్తినని పేర్కొన్నారు. కలెక్టరేట్ గా ఇదివరకే విషయం చెప్పానని, 100 రోజులు టైమ్ ఇచ్చాం, తప్పులు సరి దిద్దు కోవాలని చెప్పినట్లు గుర్తుచేశారు. డబ్బు లు కలెక్ట్ చేస్తున్నారని తెలిస్తే వీపులు పగులు తాయని, ఇప్పటికైనా మారాలని లేకపోతే రోడ్డుమీద గల్లాపట్టి నిలదీస్తానని బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి హెచ్చరించారు.

# కాంగ్రెస్‌లో కొత్త రూల్

**మొదటిపేజీ తరువాయి..**



కరీంనగర్ జిల్లాలో బలమైన నేత. ఈ కారణంతోనే అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా, నిజామాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు సీఎం రేవంత్‌రెడ్డి. అదేవిధంగా అలంపూర్‌లో పోటీ చేసిన ఓడిన సంపత్‌కుమార్ నాగర్ కర్నూల్ నుంచి, మైనంపల్లి హన్మంతరావు మల్కాజిగిరి లేదా మెదక్ లోక్‌సభ స్థానాల నుంచి పోటీ చేయాలని ఆశించారు. నిన్నమొన్నటివరకు ఆయా నియోజకవర్గాలకు ఈ ముగ్గురు నేతల పేర్లే విస్తృతంగా ప్రచారం జరిగాయి. తొలి జాబితాలోనే వీరి పేర్లు ఉంటాయని భావించారు. నాగర్ కర్నూల్‌లో సంపత్‌కుమార్‌కు పోటీగా మల్లు రవి టికెట్ ఆశించడం వల్ల కొంత పోటీ కనిపించింది. ఐతే కాంగ్రెస్ ఫస్ట్ లిస్ట్ విడుదల సందర్భంగా.. గతంలో పోటీకి అవకాశం ఇచ్చిన వారికి మరో చాన్స్ ఇవ్వలేమని కాంగ్రెస్ హైకమాండ్ తేల్చేయడంతో జీవన్‌రెడ్డి, సంపత్‌కుమార్, హన్మంతరావులకు దాదాపు టికెట్ లేనట్లేనని ప్రచారం జరుగుతోంది. వీరికి ప్రత్యామ్నాయంగా మల్కాజ్‌గిరిలో ప్రొఫెసర్ కోదండరాం, నాగర్‌కర్నూల్‌లో మల్లు రవి, మెదక్‌లో నీలం మధు, నిజామాబాద్‌లో ఈరవత్రి అనిల్‌కుమార్ పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. ఈ నలుగురు నేతలకు అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశం కల్పించలేకపోయింది కాంగ్రెస్. ఎమ్మెల్సీ హామీతో కోదండరాం పోటీ నుంచి తప్పుకోగా, నీలం మధుకు పటాన్‌చెరు టికెట్ కేటాయించి ఒక్కరోజులోనే వెనక్కి తీసుకుంది. ఇక ఈరవత్రి అనీల్, మల్లు రవి పూర్తిగా పార్టీ సేవకే పరిమితమయ్యారు. దీంతో లోక్‌సభకు వీరి పేర్లను సీరియస్‌గా పరిశీలిస్తున్నట్లు చెబుతున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయంతో రేసులో ముందన్నట్లు కనిపించిన ముగ్గురు నేతలు అనూహ్యంగా అవకాశం కోల్పోయినట్లేనని అంటున్నారు.

# లంచాలు తీసుకుంటే వీపులు పగులుతాయి..

**మొదటిపేజీ తరువాయి..**

భావిస్తే కామారెడ్డి నుంచి వాలంటరీ ట్రాన్స్ ఫర్ చేసుకోవాలని వెళ్లిపోవాలని సూచించారు. తాను ముక్కుసూటి వ్యక్తినని, తన నైజం ఇంతేనని ప్రజలకు, అధికారులకు మరోసారి స్పష్టం చేశారు. తాను మార్పు కోరుకుంటున్నానని, ప్రజా ప్రతినిధులు నిజాయితీగా ఉంటే.. అధికారులు సైతం అంతే నిజాయితీపరులుగా ఉంటారని నమ్మే వ్యక్తిని తానని చెప్పారు. నిజాయితీగా ఉంటూ మద్యం, డబ్బులు పంచకుండా ప్రజల్లో తిరిగి ఎన్నికల్లో విజయం సాధించిన వ్యక్తినని పేర్కొన్నారు. కలెక్టరేట్ గా ఇదివరకే విషయం చెప్పానని, 100 రోజులు టైమ్ ఇచ్చాం, తప్పులు సరిదిద్దుకోవాలని చెప్పినట్లు గుర్తుచేశారు. డబ్బులు కలెక్ట్ చేస్తున్నారని తెలిస్తే వీపులు పగులుతాయని, ఇప్పటికైనా మారాలని లేకపోతే రోడ్డుమీద గల్లాపట్టి నిలదీస్తానని బీజేపీ ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి హెచ్చరించారు.

# కాంగ్రెస్ కైట్.. కహానీ..

**మొదటిపేజీ తరువాయి..**



కాలం ఎంఐఎం అధినేత ఒవైసీ ఆయనతో భుజంభుజం కలిపి నడిచారు. అధికారం మారిన తరువాత ప్రస్తుతం ఆ పరిస్థితి కనిపించడం లేదు. అందుకే మజ్లిస్ పార్టీ విధానం, లక్ష్యం కూడా పాతబస్తీలో తన పట్టు నిలుపుకోవడమేనని పరిశీలకులు విశ్లేషిస్తుంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ బీఆర్ఎస్ కు దూరం జరిగే ప్రయత్నాలు ప్రారంభించారు. అసలు ఎన్నికలకు ముందే బీఆర్ఎస్ ఓటమి పాలౌతుందన్న అంచనాలు, సర్వేలు వెలువడటం మొదలు పెట్టినప్పటి నుంచే బీఆర్ఎస్, మజ్లిస్ మధ్య మైత్రీ బంధం సడలిందని పరిశీలకులు ఉదాహరణలతో సహా విశ్లేషణలు చేశారు. రేవంత్ సీఎం పగ్గాలు అందుకున్న తరువాత సందేహాలకు అతీతంగా బీఆర్ఎస్ కు మజ్లిస్ దూరం జరిగిందని తేలిపోయింది. మేడిగడ్డ సందర్శనకు రేవంత్ సర్కార్ ఆహ్వానాన్ని మజ్లిస్ మన్నించింది. ఆ పార్టీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ తో పాటు మేడిగడ్డ సందర్శనకు వెళ్లారు. బీఆర్ఎస్ ఆ ఆహ్వానాన్ని మన్నించలేదు. మేడిగడ్డ సందర్శనకు వెళ్లలేదు. అయినా లెక్క చేయకుండా మజ్లిస్ ఎమ్మెల్యేలు మాత్రం తాము కాంగ్రెస్ తోనే ఉన్నామని చాటేందుకు మేడిగడ్డ సందర్శన కార్యక్రమాన్ని ఉపయోగించుకున్నారు. వాస్తవానికి ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలకు ముందు నుంచీ కూడా బీఆర్ఎస్ బీజేపీకి బీ టీమ్ అన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. మద్యం కుంభకోణం కేసు విషయంలో కల్వకుంట్ల చంద్రశేఖరరావు కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు లభించిన, వెసులుబాట్లను కాంగ్రెస్ ఉదాహరణలుగా చూపుతూ ఆ రెంటి రహస్య మైత్రినీ ఎండగడుతూ వచ్చింది. ఇకకాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ అవినీతికి బ్రాండ్ అన్న ఆరోపణలను సైతం కాంగ్రెస్ గతంలోనే చేసింది. అయితే అప్పట్లో ఈ విషయాలను వేటినీ పట్టించుకోని మజ్లిస్ రాష్ట్రంలో బీఆర్ఎస్ గద్దె దిగడంతోనే కాంగ్రెస్ ఆరోపణలు వాస్తవమేనంటూ గళం సవరించుకుంది. మజ్లిస్ బీఆర్ఎస్ కు దూరం జరగడం, కాంగ్రెస్ కు దగ్గరవ్వడం అనూహ్య పరిణామం ఏమీ కాదు. ఎందుకంటే ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీతోనే నడుస్తుందన్న విషయం తెలిసిందే. ఎందుకంటే పాత బస్తీలో తన పట్టు నిలుపుకోవాలంటే మజ్లిస్ కు రాష్ట్రంలో అధికార పార్టీ అండ అవసరం. ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే.. రేవంత్ రెడ్డి సర్కార్‌కు అవసరమైన మెజారిటీ కంటే నాలుగైదు సీట్లు మాత్రమే అధికంగా ఉన్నాయి. పదేళ్ల తరువాత రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ లో ఇప్పుడు కనిపిస్తున్న ఐక్యత ఎంత కాలం ఉంటుందన్నది, ఆ పార్టీ గురించి తెలిసిన వారంతా అనుమానమే అంటున్నారు. అసంతృప్తి బీజాలు మొలకెత్తి, జంపింగుల భయం ఆ పార్టీని, అలాగే ముఖ్యమంత్రి రేవంత్ ను వెన్నాడుతూనే ఉంటుంది. అందుకే రేవంత్ తన ప్రభుత్వాన్ని సుస్థిరంగా కొనసాగించే ధీమా కోసం ఆయన మజ్లిస్ మైత్రిని మద్దతును సహజంగానే కోరుకుంటారు. అందుకే పరస్పర ప్రయోజనాల పరిరక్షణలో భాగమే మజ్లిస్, కాంగ్రెస్ దోస్తానా అని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.



# భట్టికి అవమానం

**మొదటిపేజీ తరువాయి..**

పలువురు మంత్రులు సోమవారం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. యాదాద్రి బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా సీఎం దంపతులు తొలి పూజలో పాల్గొని పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ పాల్గొన్నారు. స్వామి దర్శనం, ప్రత్యేక పూజల అనంతరం సీఎం దంపతులు, మంత్రులకు ఆలయ పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సమయంలో ఇతర మంత్రులు స్టూల్స్ పై కూర్చోగా భట్టి విక్రమార్క కింద కూర్చోవడంపై ప్రతిపక్ష నేతలు అభ్యంతరం తెలిపారు. ఈ ఫోటోను ట్విట్టర్ లో షేర్ చేసిన బీఎస్పీ తెలంగాణ చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. దేవుడి సాక్షిగా డిప్యూటీ సీఎంకు అవమానం జరిగిందని అన్నారు. దళితులకు అవమానాలు లేని పోరాటం కోసమే బీఎస్పీ పోరాటం చేస్తుందన్నారు. యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి సాక్షిగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు అవమానం జరిగిందని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ మండిపడ్డారు. తెలంగాణ భవన్ లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'రెడ్డి నాయకుల దగ్గర ఓ ఎస్సీ బిడ్డను క్రింద కూర్చోబెట్టారు. రేవంత్ రెడ్డి సతీమణిని పైన కూర్చోబెట్టి బీసీ బిడ్డ అయిన కొండా సురేఖను క్రింద కూర్చోబెట్టారు. దేవుడి దగ్గరే ఇంత అవమానం జరిగితే దళిత జాతి.... ఎక్కడ చెప్పుకోవాలి... ఎవరికి చెప్పుకోవాలి.? కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైన భట్టినే అవమానించారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## చిన్నారులకు విషం ఇచ్చి చంపిన తల్లిదండ్రులు



**మహబూబాబాద్ - ప్రభాతసూర్యుడు :** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం అంకన్నగూడెం గ్రామంలో విషాదం జరిగింది. ఇద్దరు కూతుళ్లకు పేరెంట్స్ కందగట్ల అనిల్- దేవి విషం ఇచ్చి చంపివే- సారు. భార్య, భర్తల మధ్య గోడవలే అభంశుభం తెలియని చిన్నారులు చావుకు కారణంగా సమాచారం. మృతులు లాస్య, లోహిత. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, విచారణ చేపట్టారు. దంపతులు పరారీ లో వున్నారు.

# సంపాదకీయమ్..

## బీజేపీ మూడంచెల వ్యూహం

దేశంలో తమకు ఉన్న సానుకూనతలను ఓట్లుగా మలుచుకునేందుకు ఈ ఎన్నికల్లో బీజేపీ మూడంచెల వ్యూహాన్ని అవలంబిస్తోంది. గెలిచిన స్థానాల్లో మళ్లీ గెలవడం, కొత్త స్థానాలు గెలవడం, 2014 ఎన్నికల్లో గెలిచి? 2019లో కోల్పోయిన స్థానాలను తిరిగి గెలుచుకోవడం అనే వ్యూహం ద్వారా 370 టార్గెట్‌ను తేలిగ్గా చేరుకోవచ్చన్నది కమలం పార్టీ ఆలోచన. 2014 ఎన్నికల్లో బీజేపీ 282 సీట్లలో గెలుపొందింది.మొత్తం 542 స్థానాలున్న లోక్‌సభలో సగానికి పైగా ఓ పార్టీ సొంతంగా గెలుచుకోవడం మూడు దశాబ్దాల తర్వాత అదే మొదటిసారి. 2019 ఎన్నికలు వచ్చేనాటికి బీజేపీ బలం మరింత పెరిగింది. గత ఎన్నికల్లో కమలం పార్టీ 303 స్థానాల్లో గెలుపొందింది. ఈ చరిత్రాత్మక విజయమే బీజేపీ కొత్త ఎత్తులకు చేరుకోవడానికి అవకాశం కల్పించింది.అయితే పోలిస్తే 2019లో ఎక్కువ స్థానాల్లో గెలిచినప్పటికీ?2014లో గెలిచిన 282 స్థానాల్లో 35 సీట్లు కోల్పోయింది బీజేపీ. 56 కొత్త స్థానాల్లో గెలవడం ద్వారా ఎక్కువసీట్లు ఖాతాలో వేసుకున్నప్పటికీ..35 సిట్టింగ్ స్థానాలను కోల్పోవడం పార్టీ పెద్దలను పునరాలోచనలో పడేసిందికాగా, 2014తో పోలిస్తే 2019లో ఉత్తరప్రదేశ్‌లో 14 చోట్ల, బీహార్‌లో ఆరు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు ఇంకొన్ని రాష్ట్రాల్లో ఒక్కొక్కస్థానం బీజేపీ కోల్పోయింది. ఈ 35 సీట్లలో మిత్రపక్షాలకు కేటాయించినవిపోగా మిగిలిన 26 స్థానాలను 2024 ఎన్నికల్లో గెలుచుకోవాలన్నది బీజేపీ లక్ష్యం. వీటితో పాటు గత ఎన్నికల్లో గెలిచిన 303 స్థానాల్లోనూ కాషాయ జెండాను రెపరెపలాడించాలని కమలం పార్టీ భావిస్తోంది.గత ఎన్నికల్లో గెలిచిన 303, పోగొట్టుకున్న 26 స్థానాల్లో మళ్లీ గెలిచినా బీజేపీ టార్గెట్ 370 చేరుకోవడం సాధ్యం కాదు. దీని కోసం?కొత్త స్థానాల్లో గెలుపొందడమనే మూడో దశ వ్యూహం సిద్ధం చేసుకుంది. 2019లో 72 స్థానాల్లో బీజేపీ రెండోస్థానంలో నిలిచింది. ఈ స్థానాల్లో 15 సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంది. ఈ 72 స్థానాల్లో 10శాతం ఓట్లను పెంచుకోవడం ద్వారా 370ని చేరుకోవడానికి అవసరమైన 41 స్థానాలను గెలుపొందగలమన్నది బీజేపీ ఉద్దేశం. అలాగే 50శాతం సీట్లను కూడా పొందాలన్నది బీజేపీ లక్ష్యంగా పెట్టుకుంది. 2019లో గెలిచిన 303 స్థానాల్లో 224 సీట్లలో బీజేపీకి 50శాతానికి పైగా ఓట్లు పడ్డాయి. ఆయా స్థానాల్లో ఓటింగ్ శాతాన్ని నిలబెట్టుకోవడంతో పాటు కొత్తగా గెలవబో- యే స్థానాల్లోనూ 50శాతం ఓట్లు పొందాలని భావిస్తోంది.ఓడిపోయే స్థానాల్లోనూ వీలయినంత మేర ఓట్లు రాబట్టుకోవాలన్నది కూడా కాషాయదళం ఆలోచన. మొత్తంగా 50శాతం ఓట్లు, మూడొంతుల సీట్లు ఖాతాలో వేసుకుని తిరుగేలేని మెజార్టీతో దేశాన్ని పాలించాలన్న అతిపెద్ద లక్ష్యం దిశగా ప్రధాని మోదీతో పాటు బీజేపీ పెద్దల అడుగులు పడుతున్నాయి.రామాలయం, ఆర్టికల్ 370 ఎత్తివేత, త్రిబుల్ తలాక్ రద్దు వంటి అసాధ్యాలెన్నింటినో ఈ ఐదేళ్ల కాలంలో సుసాధ్యాలు చేసింది బీజేపీ. ఆ పార్టీ చరిత్రలోనే ఈ ఐదేళ్ల కాలం స్వర్ణయుగం అని చెప్పొచ్చు. మాతృసంస్థ ఖీూా, బీజేపీ సుదీర్ఘ లక్ష్యాలు నెరవేరిన కాలం ఇది. హిందుత్వకు అమిత ఆదరణ లభించిన సమయం.ఇప్పుడు చేరుకున్నన్ని లక్ష్యాలు గతంలో ఎప్పుడూ బీజేపీ సాధించలేదు. ఆ అవకాశమూ లేదు. ఈ ఐదేళ్ల కాలంలో బీజేపీది సరికొత్త చరిత్ర. ఆ కొత్త చరిత్ర పునాదులు అత్యంత బలంగా ఉన్నాయన్న నమ్మకంతోనే ప్రధాని మోదీ 370 గురించి మాట్లాడుతున్నారు. మరింత బలంగా మారతామన్న విశ్వాసాన్ని వ్యక్తంచేస్తున్నారు.అమిత్ షా మొదలుకుని శివరాజ్ సింగ్ చౌహాన్ దాకా బీజేపీలో జాతీయస్థాయిలో ప్రభావం చూపగల నేతలు ఎందరో ఉ న్నప్పటికీ?. ప్రస్తుతమైతే కమలం పార్టీకి కర్త, కర్మ, క్రియ అన్నీ మోదీనే. ఒక్కమాటలో చెప్పాలంటే బీజేపీ ముఖచిత్రం మోదీనే. అలాగే దేశం ముఖచిత్రంగా కూడా తానుండాలన్నది ప్రధాని లక్ష్యం.ఆ క్రమంలోనే భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా, అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, బలీయమైన దేశంగా తీర్చిదిద్దుతామన్న మాటను ఎన్నికల ప్రచారంలో పదే పదే చెబతున్నారు. భారత్‌కు తృతీయ ప్రపంచ దేశమన్న హోదా తొలగిపోయి?అభివృద్ధి చెందిన దేశమన్న గుర్తింపు రావడానికి 2047ను డెడ్‌లైన్‌గా పెట్టారు ప్రధాని.ఆ కల నెరవేరడానికి మార్గం ఇప్పుడు బీజేపీని గెలిపించడం ఒక్కటే అన్న విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో ప్రధాని విజయం సాధిస్తున్నారు. దేశ గతిని ఇప్పటికే చాలా మార్చామని..ఇకముందు సమూలంగా మార్చేస్తామని ప్రధాని ఆత్మవిశ్వాసంతో చెప్పడం వెనక ఈ పదేళ్ల కాలంలో మరీ ముఖ్యంగా బీజేపీ బంగారుకాలంగా భావించే ఈ ఐదేళ్లకాలంలో సాధించిన విజయాలే కారణం.కోట్లాది ప్రజలున్న ఈ దేశంలో పదేళ్లక్రితం రామజన్మభూమిలో రామాలయం నిర్మితమవుతుందంటే నమ్మేవారి సంఖ్య వేలల్లో కూడా ఉండకపోవచ్చు. కానీ పదేళ్లు తిరిగే సరికి బీజేపీ పాలనలో అయోధ్య నుంచి బాలరాముడు చిరుదరహాసం చిందిస్తూ దేశప్రజలను ఆశీర్వదిస్తూ?.సార్వత్రిక ఎన్నికల ప్రచారనికి కేంద్రబిందువయ్యేలా పరిస్థితులు మారిపోయాయి.అంగరంగవైభవంగా, చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయేలా జరిగిన రామమందిర ప్రారంభమహోత్సవం సాధారణ ఎన్నికల్లో పార్టీల గెలుపోటములను నిర్ణయిస్తాయన్నది కాదనలేని సత్యం. సరిగ్గా ఎన్నికలకు ముందు జరిగిన ఈ మహావేడుక ప్రభావం? రామజన్మభూమి ఉద్యమం మహోధృతంగా సాగిన ఉత్తరభారతదేశానికే పరిమితం కాదని.. దక్షిణ భారతంలోనూ బీజేపీకి ఓట్ల వర్షం కురిపించబోతోందని రాజకీయ నిపుణులు తేల్చిచెబుతున్నారు. అయోధ్య అధికారపీఠంపై మూడోసారి కూర్చోబెట్టబోతోందన్న ధీమాతోనే ప్రధాని దేశాభివృద్ధి, బలమైన ఆర్థిక వ్యవస్థ వంటి సుదీర్ఘ లక్ష్యాల గురించి మాట్లాడుతున్నారని నిపుణులు విశ్లేషిస్తున్నారు.అయోధ్యలానే ఈ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు బాటలు వేసింది ఆర్టికల్ 370 ఎత్తివేత. ఖీూా, ఃఏఖ చిరకాలస్వప్నమయిన ఆర్టికల్ 370 ఎత్తివేత స్ఫూర్తిగానే ప్రధాని ఎన్నికల్లో కమలం పార్టీకి 370 సీట్లు కట్టబెట్టాలని దేశప్రజలకు పార్లమెంట్ వేదికగానూ, ఎన్నికల ర్యాలీల్లోనూ విజ్ఞప్తి చేస్తున్నారు.ఇక త్రిబుల్ తలాక్ రద్దు, అంం, కామన్ సివిల్ కోడ్ అమలుకు ప్రయత్నాలు, బ్రిటిష్ చట్టాల స్థానంలో కొత్త నేరచట్టాలు, సెకండ్ వేవ్‌లో విధ్వంసం సృష్టించినప్పటికీ?కరోనా సవాళ్లను తట్టుకుని మరీ దేశ ఆర్థిక వ్యవస్థ కునారిల్లిపోకుండా అడ్డుకున్న వైనం, శాంతిభద్రతల పరిరక్షణ, పెనుభూతంలా వెంటాడే ఉగ్రవాదం ప్రభావం తగ్గిపోవడం వంటివి ..బీజేపీ పాలనపైనా, ప్రధాని పైనా దేశప్రజల్లో సానుకూల భావాన్ని పెంచాయి.

# గులాబీకి గడ్డుకాలం



**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** అతిపెద్ద ప్రజాస్వామ్యం మనది. పాలకులను ఎన్నుకునేది ప్రజలే. వారు ఎవరికి అధికాం ఇస్తే వాళ్లే కింగ్ అవుతారు. వాళ్లను తక్కువగా అంచనా వేస్తే పాతాళానికి తొక్కేస్తారు. చరిత్రలో అలాంటి ఘటనలు ఎన్నో ఉన్నాయి. తాజాగా తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ తమకు తిరుగులేదని భావించింది. తాము రాజులం ప్రజలు బానిసలు అన్నట్లుగా వ్యవహరించింది. దీంతో 2023 ఎన్నికల్లో ప్రజల దెబ్బకు గద్దె దిగింది. ఇప్పుడు గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది. ప్రజలతో ఆటలాడుకుంటే ఎలా ఉ ంటుందో బీఆర్‌ఎస్‌కు రుచి చూపించారు తెలంగాణ ఓటర్లు. తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్‌ఎస్(టీఆర్‌ఎస్)కు ప్రజల్లో మంచి క్రేజ్ ఉండేది. నాడు ఉద్యమ సారథిగా కేసీఆర్ ఎవరిని నిలబెట్టినా ప్రజలు గెలిపించేవాళ్లు. కేవలం కారు గుర్తును చూసి ఓటు వేసేవారు. ఇక తెలంగాణ వచ్చిన తర్వాత రెండు పర్యాయాలు అధికారం కట్టబెట్టారు. పదేళ్లు పాలించిన గులాబీ నేతల్లో అహంకారం తలకెక్కింది. ప్రజలు చెప్పినట్లు తాము వినడం కాదు.. ప్రజలే తాము చెప్పినట్లు వినాలి అన్నట్లు వ్యవహరించారు. తాము ప్రభువులం.. ప్రజలు బానిసలు అన్నట్లు పాలన సాగించారు. దీంతో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లతో ఆ అహంకారాన్ని నేలకు దించారు.ఇక బండ్లు ఓడలవుతాయి.. ఓడలు బండ్లు అవుతాయి అనే సామెత బీఆర్‌ఎస్ విషయంలో నిజమైంది. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాంతీయ పార్టీని బలపర్చిన తెలంగాణ ప్రజలు.. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా ఆదరించి అధికారంలోకి తెచ్చారు. కానీ పదేళ్ల పాలన తర్వాత పార్టీనేతల అహంకారం చూసి ఓటుహక్కుతో తీసి బండకేసి కొట్టారు. ఇప్పుడు పార్లమెంటు ఎన్నికలు రాబోతున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్‌కు అభ్యర్థులు దొరకడం లేదు. ఇప్పటికే పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, జహీరాబాద్ సిట్టింగ్ ఎంపీలు పార్టీని వీడారు. చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి పోటీకి నిరాకరించారు. మహబూబ్‌నగర ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి కూడా పోటీకి విముఖత చూపుతున్నారు. అయినా అక్కడ అభ్యర్థి లేకపోవడంతో బతిమిలాడి మరీ టికెట్ ఇచ్చారు.బీఆర్‌ఎస్ ఇప్పుడు గతంలో ఎన్నడూ లేని గడ్డు పరిస్థితి ఎదుర్కొంటోంది. లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను వెతుక్కుంటోంది. బతిమాలుతోంది. అయినా ఎవరూ ముందుకు రావడం లేదు. చేవెళ్ల నుంచి ఖమ్మం వరకు, ఆదిలాబాద్ నుంచి నల్లగొండ వరకూ ఆ పార్టీ తరఫున పోటీచేసే నాయకులే కరువయ్యారు. దీంతో విధిలేక బీఎస్పీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆ పార్టీకి రెండు మూడు టికెట్లు ఇవ్వాలని గులాబీ బాస్ భావిస్తున్నారు.రాజకీయాలు ఎప్పుడు ఎలా ఉంటాయో చెప్పడం జాలా కష్టం. అధికారంలో ఉన్నామని అహంకారంతో విర్రవీగితే పాతాళానికి తొక్కేస్తారు.

తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్‌ఎస్(టీఆర్‌ఎస్)కు ప్రజల్లో మంచి క్రేజ్ ఉండేది. నాడు ఉద్యమ సారథిగా కేసీఆర్ ఎవరిని నిలబెట్టినా ప్రజలు గెలిపించేవాళ్లు. కేవలం కారు గుర్తును చూసి ఓటు వేసేవారు. ఇక తెలంగాణ వచ్చిన తర్వాత రెండు పర్యాయాలు అధికారం కట్టబెట్టారు. పదేళ్లు పాలించిన గులాబీ నేతల్లో అహంకారం తలకెక్కింది. ప్రజలు చెప్పినట్లు తాము వినడం కాదు.. ప్రజలే తాము చెప్పి నట్లు వినాలి అన్నట్లు వ్యవహరించారు. తాము ప్రభువులం.. ప్రజలు బానిసలు అన్నట్లు పాలన సాగించారు. దీంతో మొన్నటి అసెంబ్లీ ఎన్ని కల్లో ఓట్లతో ఆ అహంకారాన్ని నేలకు దించారు.



చరిత్రలో అనేక ఉదాహరణలు ఉన్నాయి. తాజాగా ఆ జాబితాలో బీఆర్‌ఎస్ కూడా చేరింది. అయితే కొన్ని పార్టీలు ఉనికిలో లేకుండా పోయాయి. అలాంటి పరిస్థితి బీఆర్‌ఎస్‌కు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత పార్టీ పెద్దలపై ఉంది.

# ముస్లింల పవిత్ర రంజాన్

## నేటి నుంచి ఉపవాస దీక్షలు

ముస్లింల పవిత్ర మాసం రంజాన్.మార్చి 12 మంగళవారం నుండి నుండి రోజా (ఉపవాస దీక్షలు ) ప్రారంభం కాను న్నాయి. రంజాన్ పండగ ప్రాముఖ్యత ఏంటి..? ముస్లింలు ఎలా జరుపు కుంటారు. ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు. చాంద్రవ ూనాన్ని అనుసరించే ఇస్లామీయ కేలం డర్ తొమ్మిదవ నెల 'రంజాన్', దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా ఈ నెలను భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం ' దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే ' రంజాన్ మాసం 'ఉపవాస దీక్షలు, ఆధ్యాత్మిక సందేశాలు ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన 'రోజా' ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించి నట్లు చరిత్ర చెబుతోంది. ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పవిత్ర మాసంలో దానధర్మా లకు కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకం.

**ఉపవాస దీక్షలు :**

రంజాన్ మాసంలో సూర్యోదయం కంటే ముందు నుండి సూర్యాస్తమయం వరకు నీరు, ఆహారం, కనీసం ఉమ్మి కూడా మింగ కుండా కఠోర ఉపవాస దీక్ష చేపడతారు. వయస్సులో తారతమ్యం లేకుండా చిన్న, పెద్ద, ముసలి వారు సైతం భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షలో ఉ ంటారు. ఉపవాస దీక్షలతో బలహీనతలు, వ్యసనాలను జయించవచ్చని ఇస్లాం మత గురువులు చెబుతారు. ఉపవాస దీక్షల వల్ల జీర్ణశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉ ంటారని శాస్త్రం చెబుతుంది. ఉపవాస దీక్షలు (రోజా)సహరీతో ప్రారంభమై ఇఫ్తార్‌తో ముగుస్తుంది. ఇఫ్తార్ విందులు, సుర్మా

**దానధర్మాలు ఎందుకు చేస్తారు..?**

ఖురాన్ సిద్ధాంతం ప్రకారం తాము సంపాదించిన దానిలో పేదవారి కొరకు కనీసం నూటికి రెండు రూపాయలు అయినా దానధర్మం చేయాలని భావిస్తా- రు, పండ్లు, గోధుమలు, సేమియా, బట్టలు, బంగారం మొదలినవి దానం చేయాలని ఖురాన్ చెబుతోంది. రంజాన్ నెలలో ఇలా దానం చేస్తే నిరుపేద వారు కూడా పండుగ పూట సంతోషంగా ఉ ంటారని ముస్లిం పెద్దలు చెబుతుంటారు. ఈ దానధర్మ గుణం ,భక్తి భావాన సంవత్సరం మొత్తం అనుసరించాలని పవిత్ర రంజాన్ నెలతో ప్రారంబి స్తారు. ఆకలి అంటే ఎంత కఠినంగా ఉంటుందో స్వయంగా అనుభవిస్తే తప్ప అనుభవంలోకి రాదు అనే భావనతో ఈ రంజాన్ 'రోజా' ఉ పవాసదీక్షలు అనే సూత్రాన్ని ప్రతిపాదించారు. లోకంలో ఎంతో మంది అభాగ్యులు, నిరుపేదలు ఆకలితో అలమటిస్తూ దుర్భరమైన జీవితాలను వెల్లబుచ్చుతున్న వారి కొరకు మాన- వత్వంతో విధిగా తమ సంపాదనలో కొంత శాతం కేటాయించి సాటివారికి దాన ధర్మాలు చేయాలి అని సూచించారు, మనకు ఆకలి వేస్తే భరించడం ఎంత కష్టమో 'రోజా' ఉ పవాసం ద్వార తెలియజేసి సాటి నిరుపేదలకు దానధర్మాలు చేయమని పవిత్ర ఖురాన్ సూచిస్తుంది. మానవీయ విలువలను తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంధాన్ని తప్పకుండా ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు చదవాలి, లేదా వినాలి అనే నియమమం కుడా ఉంది.



### నమాజ్ విశిష్టత

ప్రతి మాసంలోను శుక్రవారం రోజున ముస్లింలు నమాజ్ చేయడం ఆనవాయితీగా వస్తూనే ఉంది. ఇక రంజాన్ మాసంలో మత పెద్దలతో నమాజ్ చేయించడం ప్రశస్తమైనది. మసీద్ కు వెళ్ళలేనివారు తాము ఉన్న స్థలాన్ని శుభ్రం చేసుకొని ప్రార్థన చేసి భగవంతుడి కృపకు పాత్రులవుతారు. ముస్లింలు రంజాన్ ఆఖరు పది రోజులు ఇళ్ళు వదలి మసీదుల్లో ఉంటూ మహాప్రవక్త అల్లాహ్ గురించి ప్రార్థనలతో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించుకుంటారు. రంజాన్ పండుగను ఈదుర్ ఫితర్ అని అంటారు. నెల పొడుపు చంద్రుని దర్శించిన తరువాత రోజు ఉదయం పండుగను జరుపుకొంటారు. పండుగ ప్రార్థనలను ఈద్గాలోనే జరుపుతారు. నమాజ్ అనంతరం ముస్లింలు, ముస్లిమేతరులు ఒకరినొకరు స్నేహాభావం పెంపొందించుకొనుటకు 'అలయ్ బలయ్, ఆలింగనం చేసుకుని పండగ శు భాకాంక్షలను తెలుపుకొంటారు. పండుగ రోజు షీర్ ఖుర్మా అనబడే మధురమైన సేమియాను తప్పక వండుతారు, ఆత్మీయులకు తినిపిస్తారు. నేటితో వీరి నెలరోజుల ఉపవాస దీక్ష పూర్తవుతుంది.

### ఇఫ్తార్ విందులు



ఖర్జూరపు పండు తిని దీక్ష విరమించే ముస్లింలు ఆ తర్వాత పలురకాలైన రుచికరమైన వంటకాలను భుజిస్తారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో ప్రయాణంలో ఉన్న వారు ఉపవాసదీక్ష ఉప్పుతో కూడా విరమించే అనుమతిఉంది. ఈ వంటకాలతో పాటు సంప్రదాయ వంట హలీమ్‌ను తయారు చేసుకుని తింటారు. వీటికి సంబంధిన ప్రత్యేక హోటళ్ళు కూడా ఉంటాయి.

### 'సుర్మా'తో కళ్లకు కొత్త అందం



కళ్లకు 'సుర్మా' పెట్టుకోవడం కూడా ముస్లింలు సున్నత్ గానే భావిస్తారు. ప్రవక్త హజరత్ మహ్మద్ సదా సుర్మా పెట్టుకునే వారని అంటారు. కాటుక లాగే కళ్లకు రాసుకునే సుర్మా పౌడర్ రూపంలో ఉంటుంది. ప్రతి నమాజుకు ముందు సంప్రదాయం ప్రకారం ముఖం, కాళ్ళు, చేతులు శుభ్రం చేసుకుని సుర్మా పెట్టుకుంటారు, ఇది కళ్ళకు మేలుచేస్తుంది.

## కొనుగోలు చేసిన ఇంటిని మాకు ఇప్పించాలి



**పెద్దపల్లి - ప్రభాతసూర్యుడు :** పెద్దపల్లి పట్టణం శివాలయం పక్కన జలిల్ కు చెందిన ఇల్లు ను కొనుగోలు చేశామని తాము కొనుగోలు చేసిన ఇంటిని మాకు ఇప్పించాలని చంద పల్లికి చెందిన బట్టు కమల అధికారులను వేడుకున్నారు. 2016 లోనే ఇంటిని కొనుగోలు చేసి భర్త బట్టు మల్లయ్య పేరు న రిజిస్ట్రేషన్ చేసినట్లు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో వివరించారు. బట్టు మల్లయ్య భార్య కమల పేరున గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయించాడని పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ మొటేషన్ కోసం మున్సిపల్ అధికారికి ఇచ్చినా కాలయాపన చేసినట్లు వాపోయారు. మున్సిపల్ ప్రజా ప్రతినిధి భర్త మాట్లాడుతానని చెప్పి ఇంతవరకు కూడా న్యాయం చేయలేదని అన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215